నీ వాక్యము నన్ను బ్రతికించియున్నది. కీర్తనలు 119:50
నీ వాక్యములు వెల్లడిఅగుట తోడనే వెలుగు కలుగును. కీర్తనలు 119:130

# వాక్యపు వెలుగు

## అరిమతయియ యోసేపు

దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!

*మూలవాక్యము:-* లూకా 23:50 **అరిమతయియ అను యూదుల పట్టణపు సభ్యుడైన యోసేపు అను ఒకడుండెను.**

**అరిమతయియ అనునది యూదుల పట్టణము, ఆ పట్టణము పేరు ఈ యోసేపు యొక్క ఇంటి పేరుగా పిలువబడింది. అతని గురించి పరిశుద్ధ గ్రంథంలో ఏమి రాయబడియుందో పరిశీలిద్దాం...**

1. యేసు యొక్క రహస్య శిష్యుడు: యోహాను 19:38 అటుతరువాత, యూదుల భయమువలన **రహస్యముగా యేసు శిష్యుడైన అరిమతయియ యోసేపు,**
2. యూదులకు భయపడువాడు: యోహాను 19:38 అటుతరువాత, **యూదుల భయమువలన** రహస్యముగా యేసు శిష్యుడైన అరిమతయియ యోసేపు, తాను యేసు దేహమును తీసికొనిపోవుటకు పిలాతు నొద్ద సెలవడిగెను. పిలాతు సెలవిచ్చెను.
   - యేసు దేహము కొరకు పిలాతు నొద్ద **అనుమతికోరాడు**. అంటే ఇతనికి ఎలా అడగాలో తెలుసు.
3. యూదుల పట్టణపు సభ్యుడు: లూకా 23:50 అరిమతయియ అను యూదుల పట్టణపు సభ్యుడైన యోసేపు అను ఒకడుండెను.
4. ఘనత వహించిన ఒక సభ్యుడు: మార్కు 15:43 గనుక సాయంకాలమైనప్పుడు అరిమతయియ యోసేపు తెగించి, పిలాతునొద్దకు వెళ్లి యేసు దేహము (తనకిమ్మని) యడిగెను. **అతడు ఘనత వహించిన యొక సభ్యుడై**, దేవుని రాజ్యముకొరకు ఎదురు చూచువాడు.
5. ధనవంతుడు: మత్తయి 27:57 యేసు శిష్యుడుగానున్న **అరిమతయియ యోసేపు అను ఒక ధనవంతుడు** సాయంకాలమైనప్పుడు వచ్చి, పిలాతు నొద్దకు వెళ్లి, యేసు దేహమును తనకిమ్మని అడుగగా, పిలాతు దానిని అతని కప్పగింప నాజ్ఞాపించెను.
6. సజ్జనుడు: లూకా 23:51 అతడు **సజ్జనుడును** నీతిమంతుడునై యుండి వారి ఆలోచనకును వారు చేసిన పనికిని సమ్మతింపక దేవుని రాజ్యముకొరకు కనిపెట్టు చుండినవాడు.
   - He doesn't accept wrong things
   - **యూదుల ఆలోచనను వారు చేసే పనులను సమ్మతింపని వాడు.**
7. నీతిమంతుడు: లూకా 23:51 అతడు సజ్జనుడును **నీతిమంతుడు**నై యుండి వారి ఆలోచనకును వారు చేసిన పనికిని సమ్మతింపక దేవుని రాజ్యముకొరకు కనిపెట్టు చుండినవాడు.




8. **దేవుని రాజ్యము కొరకు కనిపెట్టుకున్న వాడు**: **లూకా 23:51** అతడు సజ్జనుడును నీతిమంతుడునై యుండి వారి ఆలోచనకును వారు చేసిన పనికిని సమ్మతింపక **దేవుని రాజ్యముకొరకు కనిపెట్టుచుండినవాడు.**

9. **తెగింపు కలిగిన వాడు : మార్కు 15:43** గనుక సాయంకాలమైనప్పుడు **అరిమతయియ యోసేపు తెగించి,** పిలాతునొద్దకు వెళ్లి యేసు దేహము (తనకిమ్మని) యడిగెను. అతడు ఘనత వహించిన యొక సభ్యుడై, దేవుని రాజ్యముకొరకు ఎదురు చూచువాడు.

10. **యేసు దేహం పట్ల ఆశ, ఆసక్తి కలిగిన వాడు:మత్తయి 27:57** యేసు శిష్యుడుగానున్న **అరిమతయియ యోసేపు అను ఒక ధనవంతుడు** సాయంకాలమైనప్పుడు వచ్చి, పిలాతు నొద్దకు వెళ్లి, యేసు దేహమును తనకిమ్మని అడుగగా, పిలాతు దానిని అతని కప్పగింప నాజ్ఞాపించెను.

11. **దేవుని దేహమునకు సుగంధ ద్రవ్యములు పూసి, నార బట్టలు చుట్టి : యోహాను 19:40** అంతట వారు యేసు దేహ మును ఎత్తికొని వచ్చి, యూదులు పాతి పెట్టు మర్యాద చొప్పున ఆ **సుగంధద్రవ్యములు దానికి పూసి నార బట్టలు చుట్టిరి.**

- **యూదులు బ్రతికి ఉన్నవారికే విలువిస్తారు. కాని, అరిమతయియ యోసేపు యేసు దేహమునకు కూడా విలువిచ్చాడు.**
- **నేడు యేసు దేహము(శరీరము) అంటే ఆయన సంఘమే, సంఘాలు పాడవకుండా, కంపు కొట్టకుండా(నేడు సంఘాలు గొడవల కారణంగా వీదినపడుతున్నాయి), మన వంతు భాద్యతగా అని సువాసన వచ్చి వచ్చేవిధంగా మన వంతు ప్రయత్నము చేయాలి. ప్రయాసపడాలి.**

12. యేసు దేహమును ఎత్తికొని వచ్చాడు **యోహాను19:40** అంతట వారు యేసు దేహమును ఎత్తికొని వచ్చి యూదులు పాతి పెట్టు మర్యాద చొప్పున ఆ సుగంధద్రవ్యములు దానికి పూసి నారబట్టలు చుట్టిరి.

**నేడు యేసు దేహము (శరీరము)ను మోయవలసిన భాద్యత మనందరిపైనా వుంది. మన సంఘము క్షేమాభివృద్ధి పొందుటకు, సువార్త విరివిగా ప్రకటించవలసిన భాద్యత మనందరి పైనా వుందని జ్ఞాపకము చేస్తున్నాను.**

13. **యేసు కొరకు క్రొత్త సమాధిని సిద్ద పరచెను: యోహాను 19:41,42** ఆయనను సిలువవేసిన స్థలములో ఒక తోట యుండెను; ఆ తోటలో ఎవడును ఎప్పుడును ఉంచబడని **క్రొత్తసమాధి**యొకటి యుండెను. ఆ సమాధి సమీపములో ఉండెను గనుక ఆ దినము యూదులు సిద్ధపరచు దినమైనందున వారు అందులో యేసును పెట్టిరి.




**14.**తన కొరకు తాను తొలిపించుకొనిన క్రొత్త సమాధిలో ఆయన దేహమును ఉంచాడు: *మత్తయి 27:60*

తాను రాతిలో తొలిపించుకొనిన క్రొత్త సమాధిలో దానిని ఉంచి, సమాధి ద్వారమునకు పెద్దరాయి పొర్లించి వెళ్లిపోయెను.

**ఇది యెషయా 53:9 లోని ప్రవచన నెరవేర్పు. “అతడు మరణమైనప్పుడు భక్తిహీనులతో అతనికి సమాధి నియమింపబడెను. ధనవంతుని యొద్ద అతడు ఉంచబడెను.**

**15.**యూదుల మర్యాద చొప్పుననే సమాధి చేసాడు: **యోహాను19:40** అంతట వారు యేసు దేహమును ఎత్తికొని వచ్చి యూదులు పాతి పెట్టు మర్యాద చొప్పున ఆ సుగంధద్రవ్యములు దానికి పూసి నారబట్టలు చుట్టిరి..

**విలువలకి రాజీ పడలేదు.**

**31/2 సం,, యేసుతో ఉండి అప్పగించిన యూదా కంటే ప్రభువు మరణాంతరము వచ్చి భక్తి శ్రద్ధలతో సమాధి చేసిన అరిమతయియ యోసేపు శ్రేష్టుడు.**